A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 71 మంగళవారం సెప్టెంబర్ 12 2023 పేజీలు 4. వేల :4 /

# నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం

# దుర్గంధం .

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11:
నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ నుంచి రోజుకు కొన్ని వేల మంది దూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు
బస్టాండ్ లో అపరిశుభ్ర వాతావరణం చోటు చేసుకుంది.
మూత్రశాల నుంచి డ్రైన్ వాటర్ బయటికి వచ్చి బస్ స్టాండ్ ప్రాంతమంతా ఆవరించి దుర్గంధం వేద చెల్లుతుంది. మూత్రశాలలో నీరు నీరు లేక మహిళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదేమని మహిళ ప్రయనికురాలు ప్రశ్నిస్తే గుత్తేదారు నీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకుపో అని అన్నాడు .నాకు ఏమి సంబంధం లేదని బస్ డిపో మేనేజర్ ను అడగండి అని ఉచిత సలహా ఇచ్చాడు, అక్కడ అన్ని, సౌకర్యాలు కల్పించి,అలాగే రోడ్ మీద మురుగు నీరు తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.





## భువనేశ్వరి, బ్రాహ్మణిలు కూడా

# బంద్ పాటించలేదు!

### -: రోజా చురకలు

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్, రిమాండ్ నేపథ్యంలో ఆ పార్టీ సోమవారం ఏపీ బంద్‌కు పిలుపునిచ్చింది. అయితే ఏపీ బంద్ ఫెయిల్ అయిందంటూ కనీసం చంద్రబాబు సొంత కంపెనీ హెరిటేజ్ కూడా మూతబడలేదని వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. తాజాగా మంత్రి రోజా కూడా తన సామాజిక అనుసంధాన వేదిక ఎక్స్ (ట్విట్టర్)లో హెరిటేజ్ తెరిచి ఉందంటూ ఓ పోస్ట్ పెట్టారు. కనీసం నారా బ్రాహ్మణి, నారా భువనేశ్వరి కూడా ఈ బంద్ పాటించలేదని ఎద్దేవా చేశారు.'చంద్రబాబు భార్య (భువనేశ్వరి), లోకేష్ భార్య (బ్రాహ్మణి) కూడా ఆ బంద్ పాటించలేదు.. బంద్ లేదు.. బొంద లేదు.. అని బార్లా తెరుచుకున్న హెరిటేజ్ సంస్థలు. చంద్రబాబు కుటుంబానికి వాళ్ళ వ్యాపారం బాగుండాలి.. ఆయన కోసం ఇతరులు మాత్రం బంద్ పాటించాలా..? వీరి నైజం తెలుసు కాబట్టే ఆంధ్రప్రదేశ్ ప్రజలు బంద్‌ని విఫలం చేశారు.' అని ట్వీట్ చేశారు



## జనసేన, సీపీఐ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన నారా లోకేశ్

చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో టీడీపీ బంద్ కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇవాళ చేపట్టిన బంద్ లో టీడపీ శ్రేణులతో పాటు జనసేన, సీపీఐ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రాష్ట్ర వ్యాప్త ధర్నాలు, నిరసనలపై పార్టీ ముఖ్యనేతలతో సమీక్ష నిర్వహించారు. పార్టీ ముఖ్యనేతల సూచనలు, సలహాల మేరకు తదుపరి కార్యాచరణకు ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా, తమకు మద్దతిచ్చిన జనసేన, సీపీఐ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కుట్రపూరిత చర్యలపై అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వస్తోందని లోకేశ్ తెలిపారు. టీడీపీ నిరసనలను అడ్డుకునేందుకు మొత్తం యంత్రాంగాన్ని వాడుతున్నారని ఆరోపించారు. కాగా, ఈ సాయంత్రం 6 గంటలకు లోకేశ్ రాజమండ్రిలో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. జైలు సమీపంలోని విద్యానగర్ క్యాంప్ సైట్ వద్ద మీడియాతో మాట్లాడనున్నారు.

## సౌదీ యువరాజుతో

# ప్రధాని మోడీ భేటీ

న్యూఢిల్లీ : ప్రాంతీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థిరత్వం, సంక్షేమంలో భారత్‌సౌదీ అరేబియాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఎంతో కీలకమని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు.
సౌదీ యువరాజు, ప్రధాని బిన్ సల్మాన్‌తో భేటీ సందర్భంగా మాట్లాడిన మోడీ, భారత్‌కు అత్యంత వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా ఒకటని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరు దేశాలు, కొత్త అంశాలతో తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నాయన్నారు.ఢిల్లీ లోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో మోడీ, మహ్మద్ బిన్ సల్మాన్‌లు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై విశ్లేషణ జరిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ఇరు దేశాల సన్నిహిత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అనేక మార్గాలను అన్వేషించాయన్నారు. ఇక సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ మాట్లాడుతూ భారత్‌లో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. జీ20 సదస్సును నిర్వహించినందుకు భారత్‌ను అభినందిస్తున్నానని, ఈ సదస్సు వల్ల యావత్ ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇరు దేశాల గొప్ప భవిష్యత్తు కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని అన్నారు. కాగా, భారత్‌లో మహ్మద్ బిన్ పర్యటించడం ఇది రెండవ సారి. భారత్‌కు వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా కీలక దేశంగా ఉంది. గత కొన్నేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో ఇరుదేశాల సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా రక్షణ , భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్‌సౌదీ అరేబియా వ్యూహాత్మక భాగస్వామ్య మండలిని 2019 లో ప్రకటించారు. 2020 డిసెంబరులో అప్పటి



భారత చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఎంఎ నరవణె కూడా సౌదీ అరేబియాలో తొలిసారి పర్యటించారు. అనంతరం ఇరు దేశాల సైనిక ఉన్నతాధికారుల మధ్య రాకపోకలు సాగుతున్నాయి

# జి 20 ముగిసింది..

## ఇక దేశ సమస్యలపై దృష్టి పెట్టండి : మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోమవారం మోడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జి20 సమావేశాలు ముగిశాయని, ఇప్పుడు మోడీ ప్రభుత్వం దేశసమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రధాని మోడీ వాస్తవాలను దాచడానికి తీవ్రంగా యత్నిస్తున్నారని, అయితే ప్రజలు నిజాలను తెలుసుకోవాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ మేరకు సోమవారం ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు.
" జి 20 సమావేశాలు ముగిసాయి. ఇప్పుడు మోడీ ప్రభుత్వం దేశ సమస్యలపై దఅష్టి పెట్టాలి. ఆగస్టులో సాధారణ ప్లేట్ ఫుడ్ ధర 24 శాతం పెరిగింది నిరుద్యోగం 8 శాతానికి చేరుకుంది. యువత భవిష్యత్తు అంధకారమైంది" అని పేర్కొన్నారు. కుంభకోణాలు .. మోడీ ప్రభుత్వ దుర్వినియోగం అవినీతికి దారితీసింది. కాగ్ అనేక నివేదికల్లో బిజెపిని బట్టబయలు చేసింది. జమ్మూకశ్మీర్‌లో రూ.13000 కోట్ల జల్‌జీవన్ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ స్కామ్‌లో అవినీతిని బయటపెట్టినందుకు దళిత ఐఎఎస్ అధికారిని వేధించారని పేర్కొన్నారు. ప్రధాని ప్రాణ స్నేహితుడి దోపిడీ ఇటీవల మళ్లీ తెరపైకి వచ్చిందన్నారు. 2019 ఎన్నికలకు ముందు ఆర్‌బిఐ ఖజానా నుంచి రూ.3 లక్షల కోట్లను మోడీ ప్రభుత్వానికి బదిలీ చేయాలన్న ప్రభుత్వ ఒత్తిడిని ఆర్‌బిఐ మాజీ డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్య వ్యతిరేకించారు. దీంతో ఈ బండారం బయటపడిందని చెప్పారు."మణిపూర్‌లో మళ్లీ హింస జరిగింది. హిమాచల్‌ప్రదేశ్‌లో విపత్తు సంభవించింది. అయితే అహంకారపూరిత మోడీ ప్రభుత్వం దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించకుండా



తప్పించుకుంటుంది" అని ఖర్గే ధ్వజమెత్తారు. వీటన్నింటి మధ్య మోడీ వాస్తవాలను కప్పిపుచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ కానీ ప్రజలు వాస్తవాన్ని వినాలని, చూడాలని కోరుకుంటున్నారని అన్నారు. 2024లో మోడీ ప్రభుత్వ నిష్క్రమణకు ప్రజలు మార్గం సుగమం చేయడం ప్రారంభించారని మల్లికార్జున్ ఖర్గే అన్నారు.

# స్పందన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం అందించండి.

## -సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 11: జగనన్నకు చెబుదాం – స్పందన ఫిర్యాదులపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందేస్థాయిలో నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత ధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతోపాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందేస్థాయిలో నిర్ధేశిత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను సూచించారు. జగనన్నకు చెబుదాం ఈకేవైసీకి సంబంధించి పెండింగ్ లో వున్న 2764 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ కాలువల్లో చెత్తా చెదారం తొలగింపు, పారిశుధ్య నివారణ తదితర అంశాల్లో ఈఓఆర్డీలకు బాధ్యతలు అప్పగించి బాధ్యులను చేయాలని కలెక్టర్ డిపిఓను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న 900 మంది పిల్లల గ్రాస్ ఎండోమెంట్ సర్వే మూడు రోజుల్లో కంప్లీట్ చేయాలని విద్యాశాఖ అధికారులు కలెక్టర్ ఆదేశించారు. ప్రజా విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో




క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించక పోతే మళ్లీ రీఓపెన్ అయ్యే అవకాశముందన్నారు. జగనన్నకు చెబుదాం ఆడిట్ లో ప్రజలు అసంతృప్తి చెందిన కేసులు, రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టికి సారించి పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎ పి సేవా సర్వీసులకు 1664 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ పెండింగ్ లో ఉన్నాయని 2 రోజుల్లో పూర్తి చేయాలని ఆర్డీఓలు, తాసీల్దార్లను ఆదేశించారు. రీఓపెన్ కేసులకు సంబంధించిన 43 దరఖాస్తులు వెంటనే క్లియర్ చేయాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు

1) నంద్యాల మండలం కానాలా గ్రామ వాస్తవ్యురాలు మేకల లక్ష్మమ్మ తన కుమారుడు శ్రీహర్ష తేజకు అమ్మ ఒడి పథకంకు సంబంధించిన డబ్బులు పడడం లేదని సచివాలయానికి వెళ్తే అక్కడి సిబ్బంది రెస్పాన్స్ కావడం లేదని మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

2) రుద్రవరం మండలం పెద్ద కంబలూరు గ్రామ కాపురస్తుడు మంగలి శేషుడు తనకు యల్లావత్తు గ్రామంలో సర్వే నంబర్ 658 లో 11.50 ఏకరాల భూమికి హద్దులు, ఆన్లైన్ లో మా పేర్లు ఎలాంటివి లేవని సదరు భూమికి ఆన్లైన్ మరియు హద్దులు కొలిచి ఇవ్వగలరని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 138 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.



# చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించండి.

## -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 11: జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తులను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత రైతులను ప్రోత్సహించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్ ఆవరణలో చిరుధాన్యాల విక్రయ ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు పరిశీలించారు.మిల్లెట్ సంవత్సర సందర్భంగా జిల్లాలో చిరుధాన్యాల సాగు విస్తీర్ణ స్థాయిని విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రైతులను ప్రోత్సహించారు. వర్షభావ పరిస్థితుల్లో కూడా చిరుధాన్యాల ఉత్పత్తులు బాగా వస్తాయన్నారు. డిఆర్డిఏ, రైతు సాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంట ఉత్పత్తుల, తినుబండారాల స్టాళ్లను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు.

# మురికి కుంటలుగా మారుతున్న

# నంద్యాల పట్టణంలోని కానీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11: నంద్యాల పట్టణంలోని నేషనల్ కళాశాల ముందు సర్కిల్ లో టెక్కె మున్సిపల్ స్కూల్ ముందర ప్రాంతాలలో మురికి కాల్వలు సరిగ్గా లేకపోవడంతో కాల్వలోని నీరంతా రోడ్లపై పారుతు ప్రజలు తిరగడానికి ఇబ్బందులు పడుతున్నారని భారత విప్లవ కార్మిక సంఘం (టియుసిఐ) డివిజన్ కార్యదర్శి షేక్ కలాం బాషా ఆరోపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని పలు వీధులలో సరైన వీధికాల్వలు లేక మురికి నీళ్లు రోడ్లపై పారుతున్న సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న చెవిటి వాడిముందు శంఖం వూదిన చందంగా తయారైనారని వారు అధికారులను దుయ్యబట్టారు ఇకనైనా అధికారులకు చిత్తశుద్ధి వుంటే సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.




# ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11: నంద్యాల సిపిఐ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రభుత్వాన్ని హెచ్చరించిన సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడుఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగిందని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, %ూ×ుఖజ% జిల్లా కార్యదర్శి సుంకయ్య లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, ప్రసాద్, మోట రాముడు, భాస్కర్ ధనుంజయ్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారాయుడు, సోమన్న, గోస్పాడు మండల సిపిఐ కార్యదర్శి హరినాథ్, మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మి దేవి,చేతివృత్తి దారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజల్లో సానుభూతి కోసమే ఈ నాటకాలు.

ఆంధ్రప్రదేశ్ నంద్యాల సెప్టెంబర్ 11: ప్రజల్లో సానుభూతి కోసం చంద్రబాబు ఆడిన నాటకాలు ఇకనైనా కట్టి పెట్టాలని, చట్టానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్న ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి.

స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ చేసేందుకు నంద్యాలకు వచ్చిన సీఐడీ అధికారుల ముందు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆడిన నాటకాలు: అంతా ఇంతాకావని, ఆడినాటకాలు ఇక నుండైనా కట్టిపెట్టాలని, చట్టానికి ఎవరూ అతీతులు కాదని నిరూపితం అయ్యిందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబును అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టుకు తరలించే క్రమంలో అధికారులు చంద్రబాబును హెలికాప్టర్ ద్వారా తీసుకెళ్తామని చెప్పినా ససేమిరా అంటూ రోడ్డు మార్గంలోనే వస్తానని చంద్రబాబు పట్టుబట్టడంలో అంతర్యం గ్రహించాలని ఎమ్మెల్యే అన్నారు. ఇందంతా చూస్తుంటే చంద్రబాబుపై ప్రజల్లో సానుభూతి వస్తుందన్న దురుద్ధేశంతో చేసిన పన్నాగం అని, అయితే ఆయన అవినీతి, అక్రమాల గురించి తెలిసిన ప్రజలు ఎక్కడా చంద్రబాబు అరెస్ట్ను అడ్డుకొనే ప్రయత్రం చేయలేదన్నారు. సోమవారం నంద్యాల పద్మావతినగర్ వైఎస్సార్సీపీ కార్యాలయంలో శిల్పాచక్రపాణిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించి చంద్రబాబు అరెస్ట్పై హాట్ కామెంట్స్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లాడుతూ... స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో సూట్ కేసు కంపెనీలను సృష్టించి 371కోట్ల ప్రజాధనాన్ని దోచేశారన్నారు. ఈ కేసులో సీఐడీ అధికారులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును నంద్యాలలో అరెస్ట్ చేసేందుకు వచ్చిన సందర్భంగా ఆయన చేసిన నాటకాలు ఎంతగానో రక్తికట్టించాయని ఎద్దేవాచేశారు. ఇలాంటి నాటకాలు ఇకనైనా కట్టిపెట్టాలని హితవు : పలికారు. నాడు ఓటుకు నోటుకేసులో తప్పించుకొని దాక్కున్నాడని, అలాగే పత్తికొండలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు తనతో బస్సులో చంద్రబాబు బేరసారాలు ఆడాడని దానికి తానే సాక్ష్యం అని చెప్పారు. చంద్రబాబు రిమాండుకు నిరసనగా రాష్ట్రంలో బంద్కు పిలుపునిస్తే ఎక్కడా బంద్ జరిగిన దాఖలాలు కనిపించలేదన్నారు. అవినీతి చేస్తే బంద్లు చేయడం ఎంతవరకు సమంజనమో టీడీపీ నేతలు చెప్పాలన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంలో కోట్లాది రూపాయలను దోచుకొన్నారని, అనేక కేసుల్లో విచారణ జరుపకుండా కాలయాపన చేస్తూ న్యాయస్థానాల్లో స్టేలు తీసుకురావడం చంద్రబాబుకు పరిపాటిగా మారిందన్నారు. అన్నీ కేసుల్లో విచారణ జరపాల్సిందేనని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. రానున్న రోజుల్లో వాస్తవాలు వెలికివస్తాయని,చట్టం తనపని తాను చేసుకుపోతుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కక్షతో చంద్రబాబును అరెస్ట్ చేయించారన్న దానిలో వాస్తవం లేదని, ఆయన చేసిన అవినీతి, అక్రమాలతోనే జైలుకు వెళ్ళాడన్నది బహిరంగ రహస్యం అన్నారు. ఇక చంద్రబాబు నాయుడి పని అయిపోయిందని, అలాగే టీడీపీ నాయకుల పనికూడా అయిపోయిందన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీశైలం: నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త శిల్పాభువనేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు: తిరుపంరెడ్డి, బుగ్గారెడ్డి, జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మోత్కూరు నాగేశ్వరరెడ్డి, ప్రవీణ్ తేజ, పుల్లయ్య, సుబ్బరామయ్య, పుల్లారెడ్డి, షభారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.




# మహానందిలో టిడిపి నాయకులు అరెస్టు.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 11: మహానంది మండలంలోని టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బందులో భాగంగా తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మహానందిలోని తెలుగు గంగా ప్రధాన కాలువ ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలియజేశారు.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ రోడ్డుపై జై చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.దీంతో మహానంది పోలీసులు టిడిపి నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.

# ఎమ్మార్వో ను సన్మానించిన బోయిని భూషణం

సెప్టెంబర్ 11

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమవారం నాడు స్థానిక తాసిల్దార్ కరీం.ను భీమ్ రావుపల్లి వార్డు మెంబర్ బోయిని భూషణం శాలువాతో సన్మానించారు అనంతరం భూషణం మాట్లాడుతూ భీమరావుపల్లి గ్రామానికి చెందిన ఫ్యామిలీ సర్టిఫికెట్ పుల్ల గల్ల నర్సింలుకు ఇవ్వాలని పలు అంశాలను చర్చించారు ఎమ్మార్వో కరీం గారు భీమరావుపల్లి గ్రామంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకులను ఓటు హక్కును వినియోగించుకోవాలని అటువంటి వారు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని బోయిని భూషణం గారికి సూచించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నార్సింగి మండలం అధ్యక్షులు కండ్ల కొయ్య యాదగిరి. ఆర్ ఐ నవీన్ తదితరులు పాల్గొన్నారుద



# టిడిపి బందుకు సహకరించిన బులియన్ మర్చంట్ అసోసియేషన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11:
నంద్యాల తెదేపా యువ నాయకులు భూమా విఖ్యాత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను పురస్కరించుకొని స్థానిక నంద్యాల పట్టణంలో బంద్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా బులియన్ మర్చంట్ అసోసియేషన్ నంద్యాల ప్రెసిడెంట్ గంగిశెట్టి విజయకుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి అరెస్ట్ను తీవ్రంగా ఖండించారు తప్పుడు కేసులు బనాయించి సాక్షాత్తు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం అమానుసామని తెలిపారు. అనంతరం నంద్యాల పట్టణం లోని బంగారు షాపులు బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మన్నే కృపాకర్ తెదేపా నాయకులు హెచ్ఎం అల్తాఫ్ బంగారు షాపుల యజమానులు సిలువేరి వేణు వీరయ్య సంఘ శీను యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంగా శాంతి యుతంగా బంద్ నిర్వహిస్తే అక్రమ అరెస్టులు.




బిటీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది క్రిష్ణమ్మ
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బంద్ లో బాగంగా టీడీపీ అధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాలు మేరకు ఆదోని నియోజకవర్గం లో శాంతి యుతంగా బంద్ చేస్తున్న క్రమం లో తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది క్రిష్ణమ్మ ఆలూరు టీడీపీ మాజీ ఇంచార్జ్ విరబద్ర గౌడ్ టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు వడ్డెమన్ గోపాల్ మాజీ ఎంపీపీ మురళి సాదివాలి తదితర ముఖ్య నాయకులను అక్రమంగా అరెస్టు చేసి ఆదోని 2వ పట్టణ పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగింది.

# 12వ తేదీ జరగబోయే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి.



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు సెప్టెంబర్ 11:
మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నిరసన దీక్షలు మాదిగలను మోసం చేసిన బిజెపికి వ్యతిరేకంగా జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ వర్షాకాల సమావేశాల్లో బిల్లు ఆమోదించాలని అందులో భాగంగా ఎంఎస్పి జాతీయ నాయకులు చిలక రాబిన్సన్ మాదిగ, జిల్లా కోకన్వీనర్ భాష పోగుల దరగయ్య మాదిగ, జిల్లా నాయకులు నాగశేషులు మాదిగ, ఆధ్వర్యంలో 12వ తేదీన చేపట్టబోయే నిరసన దీక్షలకు సంబంధించి ఆత్మకూరు మండలం తాసిల్దార్ ఉమారాణి కి మెమోరాండంను సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బుజ్జి ఎమ్మెస్పి జిల్లా నాయకులు కె.నాగయ్య తాలూకా కార్యదర్శి ఎస్. రామారావు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ వి. పుల్లయ్య కో కన్వీనర్లు బాలరాజు, కె లింగస్వామి, ఎస్ శ్యామ్, ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి పెద్ద దేవ సహాయం, ఎంఎస్పి మండల ప్రధాన కార్యదర్శి ఎం వరదరాజులు, ఎమ్మెస్పి మండల కార్యదర్శి ముంతన్న,టౌన్ అధ్యక్షులు నాని తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం పోచమ్మ ఆలయం వద్ద అన్నదానం

దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలోని అగ్రహారం పోచమ్మ తల్లి ఆలయ వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దోమకొండ మండల కేంద్రం లోని అగ్రహారం పోచమ్మ తల్లి ప్రాంతంలో గత మూడు సంవత్సరాల కాలంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపట్టారు. పోచమ్మ గుడి వద్ద భక్తుల విరాళాలతో రేకుల షెడ్డు నిర్మాణం, వాటర్ ట్యాంక్ నిర్మాణం, కరెంట్ స్తంభాలు మరియు బోర్ మోటార్ మొరం రోడ్డుచేపట్టారు. సిమెంట్ కుర్చీలు పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అన్నదానం కు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారని ఆలయ కమిటీ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రహార పోచమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు పున్న రాములు, ఉపాధ్యక్షులు అవధూత సహదేవ్, ప్రధాన కార్యదర్శి కర్రోల శ్యాంగౌడ్, కార్యదర్శి ఏడపల్లి గంగ రాములు, కోశాధికారి అబ్రబోయిన రాజేందర్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూన్నాము.



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు సెప్టెంబర్ 11:
ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసును,అక్రమ అరెస్టును ఖండిస్తూన్నామని బీఎస్పీ పార్టీ శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు పల్లె.చంద్రశేఖర్, ఆ పార్టీ నాయకులు అన్నారు. బి ఎస్ పి పార్టీ పల్లె.చంద్రశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ ఒక రాజకీయ పట్ల వ్యవహరించిన తీరు సరైంది కాదని ఇది కేవలం రాజకీయ కోణంలో అధికార పార్టీ వైఎస్ఆర్సిపి చేస్తున్న అరెస్టులు పూర్తిగా చట్ట విరుద్ధం. ముఖ్యమంత్రి స్థాయి నాయకుడిని అరెస్టు చేసేటప్పుడు ముందుగా సమాచారం ఇవ్వకుండా, అర్ధరాత్రి అరెస్టు చేయడానికి అధికార వైసిపి ప్రభుత్వం ప్రయత్నించిన పద్ధతి కక్ష సాధింపు నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకుల పట్ల, ప్రతిపక్ష పార్టీల పట్ల ఈ ప్రభుత్వం యొక్క ధోరణి ప్రజాస్వామ్యాన్ని గొడ్డలిపెట్టు గా ఈ అరెస్టును రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జరిగిందని భావించడం తప్పేమీ కాదు భారత రాజ్యాంగం ప్రతిపాదించిన ప్రజాస్వామ్యత పరిపాలన విధానాలను భిన్నంగా రాజకీయ పార్టీల పట్ల అవలంబిస్తున్న ధోరణి మంచిది కాదు, జగన్మోహన్ రెడ్డి అనేక కేసుల్లో ముద్దాయిగా ఉండి తాను అక్రమ కేసుల్లో ఇరికించబడ్డారని చెబుతూ, అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరిస్తున్న ప్రవర్తన తీరు గురించి ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరుతున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడులు అవినీతికి పాల్పడితే, ఎవరైనా చట్ట ప్రకారం శిక్షార్హులే అన్నారు. ప్రభుత్వ సంస్థలు, తమ సొంత సంస్థలుగా ఉపయోగించరాదని, అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడరానికి బిఎస్పి పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జి కె.రామకృష్ణ, శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ పి.శ్యామ్, మరియు ఆత్మకూరు మండలం అధ్యక్షుడు ప్రేమ రాజు, ఉపాధ్యక్షులు బి. మహేష్, మండల కన్వీనర్ డి.రమేష్, మరియు నియోజకవర్గంలోని నాయకులు ఖండిస్తూన్నామన్నారు.


# చంద్రబాబు అరెస్టును వ్యతిరేకించిన జనసేన నాయకులు మైలేరి మల్లయ్య.



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ సెప్టెంబర్ 11:
మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన బందుకు మద్దతు తెలుపుతూ నాలుగు రోడ్లో సర్కిల్ లో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేసిన ఆళ్లగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య చంద్రబాబు నాయుడు కి మద్దతుగా నిరసన వ్యక్తం చేస్తున్న జనసేన నాయకులను పోలీసులు ఆరెస్ట్ చేసి పోలీస్ స్టేషనకు తరలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, 40 సంవత్సరాల రాజకీయ అనుభవం, 74 సంవత్సరాలు వయసు ఉన్న ఒక వ్యక్తిని రాజకీయ కక్షతో చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడాన్ని మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజయవాడకు వెళ్లకుండా అర్ధరాత్రి పోలీసులు ఆయనను అడ్డుకోవడాన్ని వైయస్ఆర్సీపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగాన్ని తీవ్రంగా ఖండించారు. 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రజా ప్రభుత్వంస్థాపించబోతున్నామని ఇప్పుడు వైసీపీ నాయకులు వేసిన తప్పులు అవినీతిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య, మహబూబ్ దౌల, ఆంజనేయులు, కేశవ, ఓబుళపతి, సజ్జల నాగేంద్ర, ప్రతాప్, తిమ్మరాజు యాదవ్ ,గుర్రప్ప, చైతన్య, మంగమ్మగారి ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తాను అవినీతికి పాల్పడ లేదు అని ఘంట పథంగా చెప్పలేకపోతున్న చంద్ర బాబు.

ఆంధ్రప్రదేశ్ బనగానపల్లె సెప్టెంబర్ 11:
బనగానపల్లె పట్టణం మండల అభివృద్ధి కార్యాలయం లో శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ చంద్ర బాబు అవినీతి భాగోతం బయట పడినప్పటి నుంచి కూడా చంద్ర బాబు నాయుడు ఫ్రస్టేశన్ కు లోను అవుతున్నారు అని అందుకే ఢిల్లీ నుంచి లాయర్లను పిలిపించిన వారి మీద కూడా ఒకానొక దశలో నమ్మకం లేక తన కేసు ను తానే వాదించుకొంటాను అని చెప్పే పరిస్థితిలో వెళ్ళిపోయారు చంద్ర బాబు నాయుడు అని చెప్పారు. సిమెన్స్ యాజమాన్యం 90 శాతం పెట్టుబడి లో ఒక్కపైసా కూడా పెట్టకుండానే హుటా హూటిన 371 వందల కోట్ల రూపాయలు విడుదల చేయడం వెనుక చంద్ర బాబు వెనుక అంతార్యం ఏమిటో ప్రజలకు వివరించాలి అని చెప్పారు.ఆనాటి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సలహాను సైతం బేఖాతర్ చేయడం ఏమిటని చెప్పారు.ఐటీ, ఈడి పాటు 371 కోట్ల రూపాయలకు ఎక్కడ కూడా జీఎస్టీ కట్టలేదని ధృవీకరించింది.అంతే కాకుండా న్యాయస్థానం లో సిమెన్స్ సంస్థ తాము 90 శాతం పెట్టు బడి పెట్టలేదని 164 సి ర్ పిసి



స్టేట్ మెంట్ ఇవ్వడం కూడా జరిగింది అని చంద్ర బాబు నాయుడు ను ఇప్పుడు ఎవరు కూడా రక్షించలేరని చెప్పారు.

# చంద్రబాబు పై అపనిందను తొలగించేందుకు ట్రైనింగ్ ఖర్చులు మేము భరిస్తాము.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11:
చంద్రబాబు పై పడిన అపనిందను (?) తొలగించేందుకు, నా ఇద్దరు కుమార్తెలు పొందిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పెట్టిన ఖర్చును మేము కడతాము.బి.టెక్ చదివేటప్పుడు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ పొందిన నా పెద్ద కుమార్తె మరియు ఇతర విద్యార్థినులు, ట్రైనింగ్ పూర్తయ్యాక 2017 ఏప్రిల్ నెలలో అమరావతికి వెళ్లి ఆనాటి మంత్రి గారైన శ్రీ కొల్లు రవీంద్ర గారిని మరియు ఆనాటి మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసిన ఫోటోను చూడండి. నా చిన్న కుమార్తె కూడా బిబిఏ చదివేటప్పుడు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ తీసుకుంది. ఆ 370 కోట్ల నుండే నా ఇద్దరు కుమార్తెలు ట్రైనింగ్ తీసుకున్నారు. ఆ సొమ్మును నారా చంద్రబాబు నాయుడు గారు దోచుకుని ఉంటే నా కుమార్తెలకు ట్రైనింగ్ ను ఎవరి డబ్బుతో ఇచ్చారు? కావాలంటే నా కుమార్తెల ట్రైనింగ్ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా అయిన ఖర్చు ఎంతో చెబితే నేను తిరిగి కడతాను. శ్రీ నారా చంద్రబాబు నాయుడు దోచుకున్నారంటున్న మొత్తం నుండి నేను కట్టే సొమ్మును మినహాయించండి. నా కుమార్తెల లాంటి వారికి ట్రైనింగ్ ఇప్పించి, ఎంతో మంది క్యాంపస్ ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయి మంచి జీతాలతో ఉద్యోగాలు చేయగలిగే పరిస్థితి కల్పించిన ఆ మహానుభావుడికి, నా కుమార్తెల లాంటి వారి భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టిన సొమ్మును దోచుకున్నాడనే మచ్చ రావడం నాకు, నా కుమార్తెలకు, నా భార్యకు చాలా బాధను కలిగిస్తోంది. ఇట్లు అబ్బూరి శ్రీనివాసులు
6304371012





# నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.

## -ఆలయ మర్యాదలతో,పూర్ణ కుంభం తో స్వాగతం పలికిన ఆలయ నిర్వహణ అధికారి,ఆలయ అర్చకులు

ఆంధ్ర ప్రగతి నందవరం సెప్టెంబర్ 11: నందవరం గ్రామంలో 40 లక్షల రూపాయలతో బాల బ్రహ్మేశ్వరుడు,వీర భద్రుడు ఆలయాల పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి .బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో చౌడేశ్వరి దేవి అమ్మవారిని బనగానపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నిర్వహణ అధికారి రామానుజన్, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందవరం గ్రామంలో 40 లక్షల రూపాయలతో బాల బ్రహ్మేశ్వరుడు, వీరభద్రుడు దేవాలయాలను పునర్నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం లోని పురాతన ఆలయాలకు దేవదాయ శాఖ మరియు టిటిడి దేవస్థానం వారి సహాయ సహకారాలతో ఆలయ పునర్నిర్మానాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడంలో అందరి సహాయ సహకారాలు తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అవుకు



మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి,పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్ మోహన్ రెడ్డి,నందవరం చౌడేశ్వరి దేవి పాలకమండలి మాజీ చైర్మన్ పి.ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాలయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు పిఆర్ మురళి రెడ్డి, జిల్లెల్ల శంకర్ రెడ్డి,అల్లే సురేష్ రెడ్డి,నాగరాజు,శేష రెడ్డి, నరసింహ రెడ్డి,చెన్నారెడ్డి,దశరథ రామిరెడ్డి, చిన్న ఓబుల్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,శ్రీనివాస రెడ్డి,సుదర్శన్ రెడ్డి,నర్సిరెడ్డి,గ్రామపెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.





## మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ కు ఘన స్వాగతం

మునిపల్లి) మండల పరిధిలో ని బుసరెడ్డిపల్లి గ్రామం లో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ కు ఘన స్వాగతం పలికిన బుసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆదివారం బుసరెడ్డిపల్లి గ్రామం లో బి ఆర్ ఎస్ నుండి భారీ ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ లో చేరికలు జరిగాయి.అందోల్ నియోజకవర్గం మునిపల్లి మండల్ బుసరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి ప్రస్తుత సి డబ్ల్యు సి శాశ్వత ఆహ్వానితులు దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకోవడం జరిగింది

## రేగోడ్ మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాల్సిందే



-రేగోడు) రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని రేగోడు మండల యువత ఆదివారం బ్రహ్మంగారి మందిరం వద్ద నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేగోడు మండల నిరుద్యోగ యువకులు మాట్లాడుతూ ఎన్నికలు రాగానే రాజకీయ నాయకులకు ఎలక్షన్ స్టంట్ చేయడం అలవాటేనని అలాంటి ఎలక్షన్ స్టంట్ లో భాగంగా రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలిపి రేగోడ్ మండల యువతను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేయాలని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను కోరారు. గతంలో ఆందోల్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు చేసిన తప్పులను ప్రస్తుత నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు చేయవద్దని కోరారు. .ఈ కార్యక్రమంలో సుమన్ నాగప్ప గారి, మున్నూరు శ్రీనివాస్, వినయ్ కుమార్, అడ్వకేట్ జగదీష్, పట్లోళ్ల సతీష్ కుమార్ పాటిల్, శ్రీమాన్ కులకర్ణి, అలిగే ఆనంద్, చాకలి లక్ష్మణ్, జ్ఞానేశ్వర్, డాక్టర్ సంగమేశ్వర్, శరత్ కుమార్, సోఫీ, సంతోష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, గున్న మాణిక్, రమేష్ చారి, పూర్ణచందర్, వడ్ల రాజు, గంజి పరమేశ్వర్, శివానంద్ మండలంలోని ఆయా గ్రామాల యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మోకాళ్ళ పై నిరసన చేసిన సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు

సంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల 7వ రోజు మోకాళ్ళ పై నిరసన చేసినసమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆదివారం నాటికి నిరవధిక నిరసన దీక్షలు 7వ రోజుకు చేరుకున్నాయి. జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కార్యాలయం ముందు సంగారెడ్డి జిల్లా ఉద్యోగులు దీక్ష శిబిరంలో చాకలి ఐలమ్మ కు పూల మాలను వేసి నిరసన వ్యక్తం చేశారు తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ మోకాళ్ళ పై కూర్చొని నిరసన తెలిపారు ఈ కార్య క్రమం లో జె ఏ సి ప్రసిడెంట్ శేషాద్రి, సి ఆర్ పి ప్రసిడెంట్ దత్తు, ఎం ఐ సి మధుసూధన్, కంప్యూటర్ ఆపరేటర్ మల్లేశం, సి ఆర్ పి యాదగిరి, మెసెంజర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## నవవధువరులను ఆశీర్వదించిన అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



వట్పల్లి:) వట్పల్లి మండల్ కేంద్రానికి చెందిన ప్రశాంత్ రెడ్డి-సుమలత ల వివాహంలో పాల్గొని నవవధువరులను ఆశీర్వదించినఅందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అనంతరం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే క్రాంతన్న కు ధన్యవాదములు తెలిపి ఘనంగా సన్మానించారు

ఈ కార్యక్రమంలోనియోజకవర్గ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చైర్మన్ నరోత్తం కు శుభాకాంక్షలు తెలిపిన కోహిర్ మండల బి ఆర్ ఎస్ నాయకులు

జహీరాబాద్) రాష్ట్ర ఎస్సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఏర్పుల నరోత్తం ని ఆదివారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కోహిర్ మండల అధ్యక్షులు నర్సిములు యాదవ్ తో కలసి కోహిర్ మండల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జడ్పీటీసీ అభ్యర్థి మ్యాతరి ఆనంద్, నరొత్తం కు శాలువా పూలమాల తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బెడం పేట ఆలయ కమిటీ చైర్మన్,రాజు స్వామి,.సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవికిరణ్ వెంకట పూర్ సర్పంచ్ రాజశేఖర్,బిలాల్ పూర్ సర్పంచ్ నర్సిములు, మాద్రి సర్పంచ్ రమేష్, నాయకులు కిరణ్ శేఖర్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి నాగరికత నేర్పింది పద్మశాలిలే

## - ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణ ఖేడ్) ప్రపంచానికి నాగరికత నేర్పింది పద్మశాలిలేనని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో గల మార్కండేయ కమ్యూనిటీ భవనంని ప్రారంభించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని కులాలవారికి ప్రాధాన్యతనిస్తూ ఆత్మ భవనాలను కట్టిస్తున్నామన్నారు. కష్టపడి తమ కలతో బట్టలు నేసే నేతన్నలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు వివిధ సబ్సిడీలు అందజేస్తుందన్నారు.కమ్యూనిటీ భవనం పక్కన వంటశాల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు సాంక్షన్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, నాయకులు రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ నజీబ్, కిష్టయ్య మాస్టర్, పద్మశాలి పెద్దలు సామల బశెట్టి, అనంతం, శ్రీనివాస్, నర్సింలు, పండరి, రాఘవులు, లక్ష్మీనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు గుజ్జెటి, శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గొన్కే శ్రీనివాస్, సభ్యులు శివ కుమార్,రాములు, పండరి, చిరంజీవి, శ్రీనివాస్, అనిల్, మచ్చేందర్, పద్మశాలి బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఓం ప్రకాష్ 38వ జన్మ దిన వేడుకలు



నారాయణ ఖేడ్) పట్టణం లోని స్థానిక అంబేద్కర్ భవన్ ఆదివారము రోజు తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్శెట్టి ఆధ్వర్యంలో తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం నారాయణ్ ఖెడ్ తాలుకా అధ్యక్షులు డి ఓం ప్రకాష్ 38వ జన్మ దిన వేడుకలు ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పులే సేవాసమితి రహీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గోవింద్ యాదవ్, అంబేద్కర్ పులే సేవ సమితి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ఇ భీమాసేన,బీసీ సంఘం నాయకులు నరేష్ యాదవ్,శంకర్ గౌడ్, డి ఎస్ పి పార్టీ జిల్లా నాయకులు అలిగే జీవన్, సంఘం నాయకులు రవి,బబన్న,నర్సింలు,బీరప్పపి మహేష్,ధీరజ్,మనిక్ పటేల్, బజరంగ్, శమెల్, వై సుధాకర్, ఉపాధ్యాయులు జైపాల్,ధనరాజ్, ఎస్టీ సెల్ నాయకులు శంకర్ నాయక్,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.